నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

సోమవారం 11 డిసెంబర్ 2023
MONDAY, DECEMBER 11, 2023

SURYAPET

పేజీలు : 8
PAGES

# 2.49లక్షల మందికి ₹ 2,761కోట్లు

## రైతుల ఇంట సిరుల పంట

- వానకాలంలో రికార్డు స్థాయిలో వరి దిగుబడి
- సూర్యాపేట జిల్లాలో 10,58,290 మెట్రిక్ టన్నుల ధాన్యం రాక
- రైతుల చేతికి రూ.2,546 కోట్లు..
- రైతు బంధు సాయం ద్వారా మరో రూ.215 కోట్లు
- పుష్కలంగా సాగునీరు, భూగర్భ జలాలు పెరుగడంతోనే ఆదాయం

మధ్య పేజీల్లో..



నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో లారీలో ధాన్యం లోడ్ చేస్తున్న కూలీలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. సాగునీటి వనరులు పెంచడంతోపాటు 24 గంటల కరెంట్ ఇవ్వడంతో పంటల సాగు గణనీయంగా పెరిగింది. సూర్యాపేట జిల్లాలో కాళేశ్వరం, నాగార్జునసాగర్, మూసీ ప్రాజెక్టుల ద్వారా సాగునీరు రావడం, మిషన్ కాకతీయ ఫలితంగా భూగర్భ జలాలు పెరుగడంతో రైతులు విస్తృతంగా వరి సాగు చేశారు. ఆరేండ్ల మాదిరిగానే ఈ వానకాలం లోనూ 4,31,730 ఎకరాల్లో వరి సాగు చేయగా 10,58,290 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. 2.49లక్షల మంది రైతుల చేతికి రూ.2,546 కోట్లు అందాయి. రైతు బంధు పథకం కింద పెట్టుబడి సాయం మరో రూ.215 కోట్లు వచ్చాయి. మొత్తంగా ఈ సీజన్‌లో అన్నదాతలకు రూ.2,761 జిల్లా రైతులకు కోట్లు చేరాయి. చేతి నిండా డబ్బులతో రైతులు సంతోషంగా ఉన్నారు. యాసంగి పంటల సాగులో బిజీగా మారారు.

*– సూర్యాపేట, డిసెంబర్ 10 (నమస్తే తెలంగాణ)*

# మంత్రిగా బాధ్యతల స్వీకరణ

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. బీఆర్ అంబేద్కర్ సచివాలయం 5వ అంతస్తులోని తన చాంబర్‌లో ఆదివారం పూజలు చేసి, వేద పండితుల ఆశీర్వాదంతో సీట్లో కూర్చున్నారు.**



# హోరాహోరీగా క్రీడా పోటీలు

వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు



**రాజాపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. రెండో రోజు ఆదివారం కబడ్డీ, వాలీబాల్, పుట్‌బాల్, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, క్యారమ్ పోటీలు నిర్వహించారు.**

*– రాజాపేట, డిసెంబర్ 10*

2లో..

# పోటెత్తిన భక్తులు

**యాదగిరి గుట్టకు 70 వేల మంది రాక**

**రికార్డు స్థాయిలో ఆలయానికి రూ. 1.9 కోట్ల ఆదాయం**

8లో..



యాదగిరి గుట్టకు భక్తులు పోటెత్తారు. కార్తిక మాసం చివరి ఆదివారం, సెలవు దినం కావడంతో పెద్ద సంఖ్యలో తరలివచ్చి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. సత్యనారాయణ స్వామి వ్రత పూజల్లో దంపతులు పాల్గొన్నారు. మాఢ వీధులు, ప్రసాద విక్రయశాల, క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. సుమారు 70 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ఖజానాకు రికార్డు స్థాయిలో రూ.1,09,40,868 ఆదాయం సమకూరింది. ఆలయ పునర్నిర్మాణం తర్వాత గతేడాది కార్తిక మాసంలోనూ ఇదే మాదిరిగా భక్తులు పెద్ద సంఖ్యలో రాగా ఇది రెండోసారి.

*– యాదగిరిగుట్ట, డిసెంబర్10*

# కీరకు కేరాఫ్ వైదోనివంపు

**ఒకే గ్రామంలో 10 మంది రైతుల సాగు**

- ఒక్కొక్కరు ఎకరం చొప్పున కీర దోస సేద్యం
- 90రోజుల్లోనే లక్ష రూపాయల ఆదాయం గడిస్తున్న రైతులు
- విదేశాలకు డ్రై ఫుడ్‌గా ఎగుమతి

మధ్య పేజీల్లో..



వైదోనివంపులో సాగవుతున్న కీర